## బాధిత కుటుంబాలకు ఎంపీ నామా పరామర్శ



మృతుడి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎంపీ నామా

పెనుబల్లి, అక్టోబర్16: ఇటీవల మృతిచెందిన పలువురు కుటుంబ సభ్యులను ఎంపీ నామా నాగేశ్వరరావు సోమవారం కొత్తకారాయిగూడెంలో పలువురిని పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు, ఎంపీపీ లక్కినేని అలేఖ్య, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు మందడపు అశోక్‌కుమార్, సర్పంచ్‌లు, దొడ్డపునేని శ్రీదేవి, తేజావత్ తావునాయక్, గోదా చెన్నారావు, నాయకులు లక్కినేని వినీల్, కోమటి ప్రసాద్, లగడపాటి శ్రీను, దొడ్డపునేని రవి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

తల్లాడ, అక్టోబర్16: రంగాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు అధ్యక్షుడు కట్టా రామకృష్ణ(రాము)కు పితృవియోగం కలిగింది. ఆయన తండ్రి గౌరీశంకర్(88) సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళి అర్పించి కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు దూపాటి భద్రరాజు, దుగ్గిదేవర వెంకట్‌లాల్, దిరిశాల దాసురావు, దిరిశాల నరసింహారావు, తాతా భాస్కర్‌రావు, చింతల రేణు, రావూరి పద్మ, తల్లపురెడ్డి లక్ష్మి, గరిడేపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మేనేజర్‌కు సింగరేణి కార్మికుల వినతి



మేనేజర్‌కు వినతిపత్రం ఇస్తున్న సింగరేణి నాయకులు

సత్తుపల్లి రూరల్, అక్టోబర్ 16 : సింగరేణి కార్మికులకు రావాల్సిన 32 శాతం లాభాల వాటాను ఎన్నికల కోడ్‌కు సంబంధంలేకుండా ఇవ్వాలని సింగరేణి వోసీ మేనేజర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ విషయాన్ని సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి తమకు న్యాయం చేయాలని వారు ఆ వినతిలో కోరారు. కార్యక్రమంలో బ్రాంచి కార్యదర్శి సముద్రాల సుధాకర్, కోశాధికారి దమ్మాలపాటి నర్సింహారావు, అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శి బరిగెల శేఖర్, జహంగీర్, అశోక్, కృష్ణ, దామోదరరావు తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందేల స్థావరంపై పోలీసుల దాడి

పెనుబల్లి, అక్టోబర్16: మండల పరిధిలోని గణేశ్‌పాడు నకరికంటి నర్సయ్య మామిడితోటలో కొందరు కోడిపందేలు నిర్వహిస్తున్నట్లు సమాచారం అందుకున్న ఎస్సై సూరజ్ తన సిబ్బందితో సోమవారం దాడి చేసి చేశారు. ఈ దాడిలో 9 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి నుంచి ఒక కోడిపుంజు, రెండు కోడికత్తులు, రూ.5900 నగదు, 14 మోటార్‌సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఘనంగా బతుకమ్మ వేడుకలు

పెనుబల్లి, అక్టోబర్16: బతుకమ్మ వేడుకల సందర్భంగా మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను తీర్చిదిద్ది వాటిని గ్రామంలో ఒక చోట చేర్చి బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. పూజల అనంతరం బతుకమ్మలను సమీపంలోని చెరువుల్లో నిమజ్జనం చేశారు.



బతుకమ్మ వేడుకల్లో మహిళలు

# సండ్రను గెలిపించాలని ఇంటింటి ప్రచారం

సత్తుపల్లి, అక్టోబర్ 16 : నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్యను రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని పలు వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేస్తూ ఎమ్మెల్యే సండ్ర నియోజకవర్గానికి, సత్తుపల్లి మున్సిపాలిటీకి చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ చల్లగుళ్ల కృష్ణయ్య, నాయకులు గఫార్, షేక్ రఫీ, మల్లూరు అంకమరాజు, మరికంటి శ్రీను, మేకల నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.



పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## నెలాఖరు వరకు ఓటరు నమోదు : ఆర్డీవో

కల్లూరు, అక్టోబర్ 16 : ఓటరు నమోదు కార్యక్రమానికి ఈ నెల 30వ తేదీవరకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించిందని ఆర్డీవో అశోకచక్రవర్తి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో అర్హులై ఉండి పేరు లేని వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కల్లూరు, తల్లాడ, పెనుబల్లి, సత్తుపల్లి, వేంసూరు, ఏన్కూరు మండలాల ప్రజలు ఈ అవకాశాన్ని ఓటర్లు వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్




కల్లూరు షుగర్‌ఫ్యాక్టరీ వద్ద చెక్‌పోస్టును తనిఖీ చేస్తున్న కలెక్టర్, ఎస్పీ,



వేంసూరు : పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్ వీ.పీ.గౌతమ్

### చెక్‌పోస్టును తనిఖీ చేసిన కలెక్టర్, ఎస్పీ

కల్లూరు, అక్టోబర్ 16 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కల్లూరు షుగర్ ఫ్యాక్టరీ వద్ద సరిహద్దు చెక్‌పోస్టును కలెక్టర్ వీపీ గౌతమ్ ఎస్పీ విష్ణు ఎస్ వారియర్‌తో కలిసి సోమవారం సందర్శించారు. వారు మాట్లాడుతూ ఆంధ్రా నుంచి తెలంగాణలోకి, తెలంగాణ నుంచి ఆంధ్రాలోకి ఎవరైనా మద్యం, నగదు ఎలాంటి అనుమతిపత్రాలు లేకుండా తరలిస్తే పోలీసు అధికారులు వాటిపై నిఘా ఉంచి పట్టుకోవాలని, పట్టుబడిన మద్యం, నగదును సీజ్ చేయాలని ఆదేశించారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో చెక్‌పోస్టుల వద్ద అప్రమత్తంగా ఉండాలని, నిఘా మరింత పెంచాలని సూచించారు. వారి వెంట ఏసీపీ రామానుజం, రూరల్ సీఐ హనూక్, ఎస్సై రఘు, ఆర్డీవో అశోక చక్రవర్తి, తహసీల్దార్ పులి సాంబశివుడు, పోలీసు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

### పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

వేంసూరు, అక్టోబర్16: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కలెక్టర్ వీ.పీ.గౌతమ్ మండలంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. గూడూరు, వై.ఎస్.బంజర, మొద్దులగూడెం గ్రామపంచాయతీలోని పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ సోమవారం ఆయన పరిశీలించారు. గూడూరు, వై.ఎస్.బంజర పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎక్కువ ఓట్ల తొలగింపుపై ఆయన ప్రత్యేక దృష్టి సారించి ఈ కేంద్రాలను పరిశీలించి ఓట్ల తొలగింపుపై డిప్యూటీ తహసీల్దార్ కరుణశ్రీని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓట్ల తొలగింపుపై ఆయా గ్రామాల్లో రాజకీయ పార్టీల నాయకులు, గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు.మండలంలోని 46 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో అశోకచక్రవర్తి, ఎంపీడీవో రమేశ్, ఎంపీవో రంజిత్‌కుమార్, ఎస్సై వీరప్రసాద్, ఆర్ఐ చిరంజీవి, సిబ్బంది ఉన్నారు.

## అన్నపూర్ణాదేవిగా అమ్మవారు

సత్తుపల్లి రూరల్, అక్టోబర్ 16 : దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుగ్గపాడులో కనకదుర్గమ్మ ఆలయంలో సోమవారం అమ్మవారిని అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు, భవానీ దీక్షాపరులు అమ్మవారిని దర్శించుకుని పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.



సత్తుపల్లి రూరల్ : అన్నపూర్ణాదేవి అవతారంలో అమ్మవారు

పెనుబల్లి, అక్టోబర్16: దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహాల వద్ద సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు.



పెనుబల్లి : దుర్గామాతకు పూజలు నిర్వహిస్తున్న భక్తులు

## ఈవీఎంల భద్రత ప్రతిపాదిత భవనాల పరిశీలన



ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్, సీపీ

సత్తుపల్లి టౌన్, అక్టోబర్ 16: శాసనసభ ఎన్నికల దృష్ట్యా ఈవీఎంల భద్రత, రిసెప్షన్ కేంద్ర ఏర్పాటుకు సత్తుపల్లి పట్టణంలో యంత్రాంగం ప్రతిపాదించిన భవనాలను సోమవారం కలెక్టర్ వీపీ గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ పరిశీలించారు. తొలుత పట్టణంలోని జ్యోతి నిలయం హైస్కూల్‌ను సందర్శించారు. భద్రత రీత్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి సూచనలిచ్చారు. విద్యాసంస్థలను పోలింగ్, ఎన్నికల నిర్వహణకు వినియోగించాల్సి వస్తే ఆయా యాజమాన్యాలకు ముందుగానే సమాచారం ఇవ్వాలని సూచించారు. అవసరమైతే విద్యార్థులకు సెలవులు ఇచ్చేలా ప్లాన్ చేసుకోవాలన్నారు. ఈవీఎం స్ట్రాంగ్ రూం, అదనపు ఈవీఎంల భద్రతకు పక్కాగా ఉన్న భవనాలనే ఎంచుకోవాలన్నారు. భవనాలకు ఎన్నికల అవసరాలకు అనుగుణంగా మార్చుకుంటే ఎన్నికల తర్వాత తిరిగి పూర్వస్థితిలో భవనాన్ని యాజమాన్యాలకు అప్పగించాలన్నారు. వారి వెంట అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్, అదనపు డీసీపీ ప్రసాదరావు, కల్లూరు ఆర్డీవో అశోకచక్రవర్తి, ఏసీపీ రామాంజనేయులు, మున్సిపల్ కమిషనర్ సుజాత ఉన్నారు.



స్ట్రాంగ్‌రూమ్‌ను పరిశీలించి మాట్లాడుతున్న కలెక్టర్, సీపీ